వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 02 ఆగష్టు 2024

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**రాయచోటి, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

రాయచోటి మండల పరిధిలోని కృష్ణాపురం అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం తల్లిపాల వారోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సుగుణ, నాగమణిలు మాట్లాడుతూ చిన్న పిల్లలకు ఆరు నెలల పాటు తల్లిపాలే పట్టాలని అప్పుడే వారు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషక పదార్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగసుధా, సునందలు పాల్గొన్నారు.



## రూ.4వేలు పెన్షన్‌తో అవ్వా తాతల కళ్లలో ఆనందం

**రాయచోటి, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



రూ.4వేలు పెన్షన్‌తో అవ్వా తాతల ముఖంలో ఆనందం వెల్లివిరుస్తోందని అంతేకాకుండా 1వ తేదీ ఉదయం 6 గంటలకే పింఛను వచ్చి తమ చేతికి సచివాలయ సిబ్బంది ఇవ్వడంతో చాలా ఆనందంగా ఉన్నారని అవ్వా తాతలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఆయనతో పాటు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతాహారం - కలెక్టర్





**కడప, ఆగస్టు 1, ప్రభాతవార్త**

తల్లిపాలు బిడ్డకు అమృతాహారం, ప్రపంచంలో నేటి వరకు తల్లిపాలకు ప్రత్యామ్నాయం ఏదీ లేదని, శిశువు ఆరోగ్యంగా ఎదగడంలో తల్లిపాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ శివశంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తల్లిపాల ఆవశ్యకత గురించి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తొలి ఆహారం తల్లిపాలు, తొలి టీకా కూడా అమ్మపాలే.. నూటికి నూరు శాతం పోషక విలువలున్న తల్లిపాలు శిశువు ఆరోగ్యంగా ఎదగడంలో కాలకపాత్ర పోషిస్తాయన్నారు. భవిష్యత్తులో మంచి సామాజిక వనరుగా మన పిల్లలు తీర్చిదిద్దాలంటే ఆరోగ్యకరమైన బలవర్ధక ఆహార విలువలున్న తల్లిపాలను ప్రతితల్లి పుట్టిన పిల్లలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తల్లులకు వివరించారు. శిశు మరణాల నియంత్రణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ విస్తృత ప్రచారం చేపట్టిందని, అందులో భాగంగా ఏటా ఆగస్టు మొదటి వారాన్ని ప్రపంచ తల్లిపాల వారోత్సవంగా 1992లో ఐక్యరాజ్య సమితి నిర్దేశించింది. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడంతో తల్లిబిడ్డ మధ్య అనుబంధం పెనవేసుకుంటుంది అంటూ ఈ వారోత్సవాలలో తల్లిపాల విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేయనున్నారన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఆగస్టు 1 నుండి 7వ తేది వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశశఖ, ఐసిడిఎస్ శశఖ ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లో అవగాహన పెంచడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా దిల్షాద్ అనే బాలింత మాట్లాడుతూ తల్లిపాలను మించిన తొలి పోషకాహారం ప్రపంచంలో ఏదీ లేదని, మొట్టమొదటిసారిగా బిడ్డకు తల్లిపాలు పట్టడంలో తల్లి అని భావించే అనుభూతి అతి మధురమైనదిగా తెలిపారు. అమితమైన రోగనిరోధకశక్తిని కల్గిన తల్లిపాలను అందించే తల్లులు తమ బిడ్డల ఆరోగ్యంపై ఎంతో దదీమాను కలిగి ఉంటారని, ప్రతి ఒక్కరు తమ బిడ్డలకు తల్లిపాలను ఖచ్చితంగా అందించాలని ఆమె తెలిపారు. అనంతరం తల్లిపాల వారోత్సవాలపై ప్రచురించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన తల్లులకు జిల్లా కలెక్టర్ బ్రెడ్లు, పండ్ల రసం, బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటపతి, ఆర్టీ ఏపివివిపి శ్రీనివాసులు, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, డిఎహెచ్ఓ నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ రమాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ సురేశ్వర్‌రెడ్డి, రిమ్స్ ప్రిన్సిపల్ సురేఖ, నర్సింగ్ సూపరింటెండెంట్ మధురీ లత, పీడియాట్రిసియన్ వంధీ, వైద్య విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాబు చెప్పిందే చేస్తారు..

# చేసేదె చెప్తారు

- పేదల కష్టాలు వింటూ పెన్షన్లు పంపిణీ
- పలు కార్యక్రమాల్లో పాల్గొన్న క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**రాయచోటి, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్ దారులను పెట్టుకొని ప్రతి నెల వారికి 1వ తేదీ అందరికంటే ముందుగానే 7 గంటలలోపే పింఛన్లు అందేలా నువ్వు చర్యలు తీసుకుంటూ వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు తదితరులకు సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయడం జరిగిందని దీంతో అవ్వా, తాత ముఖాలలో చిరునవ్వు కనిపిస్తోందని ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిందే చేస్తారని చేసేదే చెప్తారని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా రాయచోటి పట్టణంలోని మాసాపేట టీ కొట్టులో ఒక సామాన్య వ్యక్తిలా టీ తాగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కార దిశగా ముందుకు వెళ్లారు. ఉదయం 6 గంటల నుంచి రాయచోటి పట్టణంలోని వివిధ వార్డులలో మంత్రి పెన్షన్లు పంపిణీ చేశారు. రాయచోటి ప్రాంతంలోని పలు మండలాల్లో మంత్రి పర్యటించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రాయచోటి జిల్లా అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా రాయచోటిని రాష్ట్రంలోనే ఒక మంచి పర్యాటక ప్రాంతంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాయచోటిని ముఖ్యమంత్రి ఆదర్శ జిల్లాగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు.

## పేదల సంక్షేమమే టిడిపి ప్రధాన ధ్యేయం



**ప్రొద్దుటూరు, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గురువారం పింఛన్ల పంపిణీలో భాగంగా గోపవరం పంచాయతీ హౌసింగ్ బోర్డు కాలనీకి నేరుగా లబ్దిదారుల ఇళ్లకు వెల్లి మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, సర్పంచ్ గద్దె మోషతో కలిసి ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవతా హృదయంతో మూడు వేలు ఉన్న వృధ్ధాప్య పింఛన్లను 4వేలకు పెంచారని, 3వేలు ఉన్న వికలాంగుల పింఛన్లను 6వేలకు పెంచారని, డయాలసిస్ రోగులకు పది వేల నుండి 15వేలకు పెంచారన్నారు. ప్రతి నెల ఒకటో తేది ఉదయం 6గంటల నుండి పింఛన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. పింఛన్ల పంపిణీతో ప్రతి ఒక్కరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ మోష, ఉప సర్పంచ్ రమాదేవి, ఎంపిడీఓ అధికారిణి కుళాయమ్మ, కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక కాలువల ద్వారా సాగునీరు అందిస్తాం

**లక్కిరెడ్డిపల్లె, ఆగష్టు 1, ప్రభాతవార్త:**

వెలుగల్లు ప్రాజెక్టు నుంచి ప్రత్యేక కాలువ ఏర్పాటు చేసి లక్కిరెడ్డిపల్లె మండలాన్ని సాగునీరు అందించి మండలాన్ని సస్యశామ్యమలంగా చేస్తామని రెండు సంవత్సరాలలో నియోజకవర్గాన్ని అన్ని విదాల అభివృద్ధి చేసి సైపిస్తామని రాష్ట్ర రవాణ, క్రీడల, యువజన శాఖ మంత్రి మండిపల్లె రాయ్ ప్రసాదురెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని యనమలవాండ్లపల్లె, అనంతపురం, ఈడిగపల్లె, వడ్డెపల్లె, జిజి రాచపల్లె, లక్కిరెడ్డిపల్లె, చింటకుంట వాళ్ళ పల్లె, గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తను ఆప్యాయంగా పలకరించి అన్ని విదాల ఆదుకుంటానని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ప్రతి గ్రామంలోను మహిళలు కర్పూర హారతులిచ్చి స్వాఘతం పలికారు. అనంతరం గంగమ్మ పడ్డెపల్లెలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె మండలం ప్రజల రుణం తీర్చుకుంటానని వచ్చే ఐదు సంవత్సరాలల్లో రాయచోటి అన్నమయ్య జిల్లాకు పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. మండలంలో 16 గ్రామ పంచాయతీలల్లో కొత్తగా బోర్లు వేసి త్రాగునీరు సమస్య తేకుండా చూస్తామన్నారు. ఈలాగే ప్రతి పల్లెకు తార్రోడ్లు ఏర్పాటు చేసి బస్సు అవసరమైన గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. యువతను ప్రభుత్వ, ప్రైవేటు సమస్థలలో ఉద్యోగాలు కల్పించడమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో పరిశ్రమాలు ఏర్పాటుకు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా కొన్ని ప్రాంతాలలో సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసి విద్యుత్ వ్యవసాయ రంగాల్లో అభివృద్ధి భాటలో నడిపిస్తామని ఆయన అన్నారు. గ్రామాలల్లో ప్రతి ఒక్కరికి ఉపాధి హామి పథకం కింద మండ్ల తోటలు పెంపకం, పనులు కల్పించడము, కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ల పంపిణీ పండుగ జరుపుకుంటామని, ప్రతి నిరుపేదకు పక్క గృహములు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తామని ఆయన అన్నారు. అనంతరం అడుగడుగను ప్రజలు ఇచ్చిన వినతులను స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ జోనల్ మాజీ చైర్మన్ యర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి మండల యువనాయకుడు యనమల మదన్మోహన్, మండ్ల రామాంజనేయులు, డాక్టర్ల సంఘం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షీఫీనాయక్, క్కిరయ్యా, అరిపుల్లా, జయచంద్రా రెడ్డి, వెంకటేశ్వర్లు. సిఇ జీవన్గాంగానాథ బాబు, ఎస్ ఐ విష్ణువర్ధన్, పోలీసులు, తాసిల్దార్ రెడ్డన్న చెల్లు శ్రినివాసులు, దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు, కావలి ఆంజనేయులు, అన్ని శాఖల అధికారులబుకర్ అన్వర్. టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



### పెంచిన సామాజిక పింఛన్లతో

# పేదల కళ్లలో ఆనందం

- ఇచ్చిన హామీనెరవేర్చిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదే
- సామాజిక పింఛన్లు పంపిణీ చేసిన బీటెక్ రవి



**వేంపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త ః**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు పెంచిన సామాజిక పింఛన్లతో పేదల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోందని పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. గురువారం వేంపల్లెలోని శ్రీరామ్‌నగర్ ప్రాంతంలో ఆయన హాజరై సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బీటెక్ రవి చేతుల మీదుగా వృద్ధాప్య, వితంతు, వికలాంగ, సామాజిక పింఛన్ల నగదు మొత్తాన్ని లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో టీడీపీ కూటమి చెప్పిన విధంగా సామాజిక పింఛను రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీమేరకు టీడీపీ కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు పెంచిన పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆ ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదేనని, పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో రూ.2వేల నుండి రూ.3వేల పింఛను పెంపు కోసం మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఐదేళ్ల సమయం పట్టిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఒకేసారి రూ.1000 పెంచి ఇస్తున్నట్లు వివరించారు. గత నెల జూలై మాసంలో మూడు నెలలకు మొత్తం రూ.7వేలు పింఛన్లు పంపిణీ చేశారని ఆయన గుర్తుచేశారు. అంతేకాకుండా తమ ప్రాంతంలో నెలకొన్న త్రాగునీరు, డ్రైనేజి సమస్యలపై స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే పరిష్కరిస్తామని, గత పాలకులకు అవగాహన లేనందున ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. ఎప్పటికీ తమరే అధికారంలో ఉంటామని అహంకారంతో ఎస్టిమేట్లు పెంచి అవకాశం లేని చోట కూడా పనులు చేశారన్నారు. పనుల్లో అలసత్వం కారణంగా ఎక్కడ చేసిన పనులు అక్కడే ఆగిపోయాయన్నారు. అస్తవ్యస్తంగా వదిలేసిన పనులు మొదలు పెట్టాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించినప్పటికీ గత ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని ఆ కాంట్రాక్టరు చెప్పారన్నారు. ఈ విషయమై నిధుల విడుదల కోసం సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజి, రోడ్ల పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివిజ సంపతి, ఈవో సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**- గిడ్డంగివారిపల్లె చెరువు పనులు పూర్తిచేస్తాం :**

మండలంలోని గిడ్డంగివారిపల్లె చెరువు 70శాతం మేర పనులు పూర్తి కాగా మిగిలిన 30శాతం పనులు పూర్తి చేస్తామని బీటెక్ రవి తెలిపారు. నిలిచిన పనులు పూర్తి అయ్యేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తసీఉకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. అలాగే ఆ చెరువుకు సంబంధించి అవినీతి జరిగి ఉంటే వెంటనే రికవరీ చేస్తామని, ఆ డబ్బును కూడా చెరువు నిర్మాణానికి సద్వినియోగం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, కన్వీనరు రామమునిరెడ్డి, సీనియర్ నేతలు జయరామిరెడ్డి, రామగంగిరెడ్డి, ఎన్ఎస్ దర్బార్, శేషారెడ్డి, పట్టణ అధ్యక్షుడు రమేష్, మాజీ వార్డు మెంబరు బక్షు, పట్టణ మైనార్టి నాయకులు తెలంగాణ వలి, డాక్టర్ కరిముల్లా, హుసేన్‌పీరా, భాస్కర్, ఆదినారాయణ, కొండయ్యా, సింగారెడ్డి రఘునాథరెడ్డి, సింగారెడ్డి నరసింహారెడ్డి, మస్తాన్, సూర్యనారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాయకులు మల్లికార్జున, మడక శ్రీను, డక్కా రమేష్, వేమాకుమార్, మారుతి, బీజేపీ నేతలు సుష్మా, గాలి హరిప్రసాద్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మొక్క జొన్న పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి

**ముద్దనూరు, ఆగస్టు 01, ప్రభాతవార్త:**



మండలంలోని శెట్టివారిపల్లె గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించి రిజిష్టర్లను మరియు రికార్డులను తనిఖీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి. వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. శెట్టివారిపల్లె గ్రామంలో రైతు సంజీవయ్య సాగు చేసిన మొక్క జొన్న పంటను ఆయన గురువారం నాడు పరిశీలించి కత్తెర పురుగు ఉధృతిని గమనించి రైతుకు తగు సూచనలు, సలహాలు తెలిపినట్లు తెలిపారు. పురుగు ఉధృతి చాలా ఎక్కువ ఉందని సూచించారు. కత్తెర పురుగు నివారణకు క్లోరిఫైరిపాస్ 2.5యమ్.యల్ ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని అన్నారు. పంటలో గుడ్డు పెట్టే దశలో ఉన్నప్పుడు వేప నూనే 5యమ్.యల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. ఇమామెక్టిన్ బెంజిట్ అనే మందును ఒక ఎకరానికి 100గ్రాములు కలిపి పిచికారి చేయాలి. లింగాకర్శక బుట్టలను ఎకరానికి 8చొప్పున పెట్టుకోవాలని సూచించారు. అలాగే రైతులు ఇష్టానుసారంగా క్రిమి సంహారక మందులు వాడరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.యస్.కే సిబ్బంది రాధా మరియు రైతులు పాల్గొన్నారు.

## 1.75కిలోలు గంజాయి స్వాధీనం - వ్యక్తి అరెస్ట్



**కడప క్రైం, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు కడప ఇన్‌ఛార్జి డీఎస్పీ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు గంజాయి విక్రయాలపై దాడులు కొనసాగిస్తున్నారు. టుటౌన్ పీఎస్ పరిధిలోని గౌస్‌నగర్‌లో ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ సమీపంలో గురువారం మధ్యాహ్నం గంజాయి విక్ర యిస్తున్న షేక్ మహ్మద్ అజారుద్దీన్ అలి యాస్ అజ్జూ అనే వ్యక్తిని అరెస్టు చేసిన ట్లు కడప టుటౌన్ ఇన్‌ఛార్జి సీఐ శివశం కర్ నాయక్ తెలిపారు. గంజాయి విక్రయి స్తుండగా పంచాయతీదారుల సమక్షంలో అతని వద్ద నుంచి 1.75 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు. దాడుల్లో ఎస్సై సంజీవరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిలెటిన్‌స్టిక్స్ స్వాధీనం

**వీరపునాయునిపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త ః**

మండలంలోని రాజుపాళెం గ్రామం వద్ద అనుమతులు లేకుండా జిలెటిన్‌స్టిక్స్ కలిగి ఉన్న 17మందిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ కె.నాగరాజు తెలిపారు. రాజుపాళెం వద్ద అనుమతులు లేకుండా, ఆథరైజ్డ్ పర్సన్ లేకుండా జిలెటిన్‌స్టిక్స్ కలిగి ఉన్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అక్కడ తనిఖీలు చేస్తుండగా అనుమానంతో వీరిని పరిశీలించగా జిలెటిన్‌స్టిక్స్ కలిగి ఉన్నట్లు గుర్తించి అనుమతులు లేవని తెలియడంతో వెంటనే వారిని వీఎన్‌పల్లె పోలీసుస్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ జిలెటిన్‌స్టిక్స్ ఎందుకు తెచ్చారు. దేనికి వాడుతున్నారన్న విషయాలపై విచారణ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అనుమతులు లేకుండా క్వార్ట్జ్ బయటకు తీసేందుకు వీటిని ఉపయోగిస్తున్నారా అని ప్రజల్లో చర్చగా మారింది.

# తహసీల్దార్ల బదిలీ

**కడప, ఆగస్టు 1, ప్రభాతవార్త**

జిల్లాలో తహసీల్దార్ల బదిలీకి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ ఎన్నికల ముందు ఇతర జిల్లాల నుంచి వచ్చిన తహసీల్దార్లకు కింద పేర్కొన్న స్థానాల్లో బదిలీ చేయడం జరిగింది. జిల్లాలోని బద్వేలు డివిజన్‌లో రాజసింహానరేంద్రను మైదుకూరు తహసీల్దార్‌గా, ఎం బాలనరసింహులును కాశినాయనకు, మహబూబ్‌బాషను కలసపాడుకు, ఎన్ చంద్రశేఖర్‌రెడ్డిని పోరుమామిళ్లకు, పిఎండి అలీఖాన్‌ను బి కోడూరుకు, డి ఉదయభాస్కర్‌రాజును బద్వేలుకు, వై ఉదయభారతిని గోపవరంకు, దామోదరరెడ్డిని బిమఠంకు, బి సువర్ణదేవిని అట్లూరుకు, జి లక్బల్ బాషను బద్వేలు ఆర్డీఓ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే కడప డివిజన్‌కు సంబంధించి ఎంవిఎస్ నారాయణరెడ్డిని కడపకు, బి శివరామిరెడ్డిని కమలాపురంకు, ఎం శ్రీవానిని వల్లూరుకు, బి జీవన్ చంద్రశేఖర్‌ను చెన్నూరుకు, ఏ నాగేశ్వరరావు సికెదిన్నెకు, అనురాధను పెండ్లిమర్రికి, ఏవి రమణమ్మను ఒంటిమిట్టకు, టి సరస్వతిని ఖాజీపేటకు బదిలీ చేశారు.

## క్రీడలకు మరింత ప్రోత్సాహం ఇవ్వండి

**వేంపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త :**



క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి క్రీడా కారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సాహం ఇవ్వాలని రవాణా, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డిని టెన్నికాయిట్ అసోసియేట్ ఉమ్మడి కడప జిల్లా కమిటి కన్వీనరు రవికుమార్ కోరారు. రాయచోటిలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని గజమాలతో ఆయన సత్కరించారు. రాయచోటి కేంద్రంగా రాష్ట్ర జూనియర్ ఎన ఇనకల పోటీలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాయచోటి కేంద్రంగా రాష్ట్ర జూనియర్ ఎన్నిక పోటీలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో క్రీడా స్టేడియాలు అధ్వానంగా ఉన్నాయని, వాటిని పునరుద్ధరణ చేయాలని కోరారు. క్రీడా శిక్షకుల సంఖ్య కూడా పెంచాలని కోరారు. త్వరలో పూర్తిస్థాయి టెన్నికాయిట్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహిస్తామని, నూతన పాలకవ ర్గాన్ని ఎన్నుకుంటామని ఎస్‌బి రవికుమార్ మంత్రి దృష్టికి తెచ్చారు.

## మాదిగ సోదరుల సంబరాలు

**తంబళ్లపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టులో అనుకూలంగా తీర్పు రావడంతో తంబళ్లపల్లె మండలంలో మాదిగ సోదరులు సంబరాలు చేసుకున్నారు. ఉదయం తంబళ్లపల్లె కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వేటా మల్లికార్జున, వెంకటప్పల సారథ్యంలో క్రాస్ రోడ్డులో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ల చిత్ర పటాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మండల అధ్యక్షుడు భాస్కర్, బొజ్జప్ప, నాగమల్లయ్య, జగదీష్, మారప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మాదిగ సోదరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు తొలిరక్షణ

**వీరపునాయునిపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త :**



తల్లిపాలే బిడ్డకు తొలిరక్షణ అని మండల వైద్యాధికారి మహమ్మద్ తాహ అన్నారు. ఈ నెల 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అంతరాలు లేకుండా పాలిచ్చే తల్లులందరికీ మద్దతు ప్రకటిద్దాం అనే థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు. బిడ్డపుట్టిన గంటలోపే తల్లిపాలు అందించడం, మొదటి ఆరునెలలు ప్రత్యేకంగా తల్లిపాలు ఇవ్వడం, రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించడంతో పాటు సురక్షితమైన పోషకాహారాన్ని పరిచయం చేయడంపై అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో రంగనాథ్, పీహెచ్‌ఎన్ ధనలక్ష్మి, సూపర్‌వైజరు పద్మావతమ్మ, సీహెచ్‌వోలు, ఏఎన్‌ఎంలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

– వేంపల్లె : తల్లిపాలు శిశువుకు ఆశీర్వాదం అని ఐసీడీఎస్ సూపర్‌వైజరు బి.నాగరత్న, ఏఎన్ఎం విజయలక్ష్మిలు అన్నారు. వేంపల్లె మండలంలోని అలిరెడ్డిపల్లె అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎంఎల్‌టీ మత, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 30ఏళ్లసుదీర్ఘ పోరాటంలో న్యాయం గెలిచింది

**వేంపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త :**



ఎస్సీ వర్గీకరణపై జరిగిన 30ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో న్యాయం గెలిచిందని ఎంఈఎఫ్ మండల కన్వీనరు ముద్దు గంగయ్య అన్నారు. గురువారం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన న్యాయబద్ధమైన తీర్పును గౌరవిస్తూ వేంపల్లెలోని నాలుగురోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంఈఎఫ్ మండల కన్వీనరు గంగయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. అణగారిన వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. 30ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎంతోమంది అమరులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పుల్లయ్య, ఎంఆర్‌పీఎస్ మాజీ అధ్యక్షుడు వెంకటయ్య, రమణ, ఉత్తయ్య, గంగాధర్, ఆంజనేయులు, గురునాథం పాల్గొన్నారు.

## కెవికె ఒనిపెంటలో మిరప సాగుపై జిల్లాస్థాయి శిక్షణ

**మైదుకూరు రూరల్,ఆగస్టు 1,ప్రభాతవార్త:**

కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలోని కెవికె ఒనిపెంటనందు మిరప సాగుపై జిల్లా స్థాయిలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమము 2/8/24 నుండి 3/8/24 నిర్వహించడమైనది కావున రైతు సోదరులు అందరూ తప్పకుండా శిక్షణ కార్యక్రమము లో పాల్గొని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కెవికె సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ ఎం.బాలకృష్ణ తెలియజేశారు. రేపటి దినం 2/8/24 తేదీ, 3/8/24 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు శిక్షణ కార్యక్రమం జరుగును ఈ కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గాల వారిగా రైతు సోదరులు పాల్గొని మిరప సాగు పై ప్రతి ఒక్కరు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 98శాతం పింఛన్ల పంపిణి

**దువ్వూరు, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాలలో గురువారం 98శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ సుగుణ శ్రీ తెలిపారు. దువ్వూరు మండలంలో 7421పింఛన్లు ఉండగా గురువారం 7280 పింఛన్లు పంపిణీ చేశామన్నారు. ఇంకా 150పింఛన్లు పంపిణి చేయవలసి ఉందని వాటిని శుక్రవారం పంపిణీ చేస్తామన్నారు. సిబ్బంది సహకారంతో 98శాతం పంపిణీ చేశామని తెలిపారు.

## ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ అభినందనీయం

**పోరుమామిళ్ల, ఆగస్టు 1 (ప్రభాతవార్త):**



ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నామని కలసపాడు మండల దళిత నాయకులు ఎమ్మార్పీస్ ఈరీ బాలజోజి పేర్కొన్నారు. 30 ఏళ్ల నాటి పోరాట నిరీక్షణ నేటికి సాకారమైందని, పేర్కొన్నారు. మందకృష్ణ నాయకత్వం చరిత్రలో నిలిచిపోవాలని పేర్కొన్నారు. ఈ వర్గీకరణ సమర్థవంతమైనదని దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిన సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ సగిలి రాయప్ప, రిటైర్డ్ ఎంఈవో బాల సుందరం, రిటైర్డ్ ఆర్మీ సగిలి ప్రసాద్, గుడిమె సునీల్, గుడిమె రామమోహన్, సత్యం, తిమోతి, తలారి నరసింహులు, ఓసూరి జేమ్స్, పిడతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఓ వరం ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు

**బి.కొత్తకోట, ఆగస్టు 1 ప్రభాతవార్త :**



నిరుపేదలకు ఓ వరం ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు అని తంబళ్ళపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి అన్నారు. గురువారం బి.కొత్తకోటలోని మండల అధికారులు, స్థానిక నాయకులు సమన్వయంతో లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి అవ్వాతాతలకు, వితంతువులకు, వృద్ధులకు రూ.4వేలు చొప్పున, వికలాంగులకు రూ.6వేల చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్టీయే కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా అందించేందుకు అధికారులను, కార్యకర్తలను సమన్వయం చేసుకొని ముందుకెళ్ళే విధంగా పనిచేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తప్పక అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎం.పర్వీన్‌తాజ్, పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ, సీడ్ మల్లికార్జుననాయుడు, కుడుంశ్రీనివాసులు, సురేంద్ర యాదవ్; సున్నపుకిట్ట, దేరంగుల నారాయణ, ఓబులేసు, ఆది, గంజిమోహన్, ప్రభాకర్, సుబ్బన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పుపై త్వరలో రివ్యూ పిటిషన్ వేస్తాం

**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**




ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి కాదని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోస మనోహర్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005 సంవత్సరంలో సుప్రింకోర్టు ఎస్సీ వర్గీకరణ కొట్టి వేసిందని, బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ వర్గీకరణ చేయాలని అలా వర్గీకరణ చేస్తే మాదిగ సామాజిక వర్గం ఓట్లను బిజెపి పార్టీకి ఓట్లు పడతాయని ఉద్దేశంతో బిజెపి రాజకీయ కుళ్లు, కుతంత్రాలు అర్థం అవుతుందని అన్నారు. జస్టిస్ చంద్రచుడ్ ఆధ్వర్యంలో ఏడుగురు కమిటీ సభ్యులతో ఎస్సీ వర్గీకరణ అనేది ఎలా తేల్చుతారు, భారతదేశంలో ఉండే ఎస్సీలు ఒక కులం ఎక్కువ అంటరానితనం ఒక కులం తక్కువ అంటరానితనం అని ఎక్కడైనా వివక్షకు గురైందా, అంటరానితనం అనేది ఎస్సీ ఉప కులాలు అన్ని సమానంగా అంటరానితనం అనుభవించాయని, భారత రాజ్యాంగం ఆర్టికల్ 341 ప్రకారం క్లాజ్ వన్‌లో ఎస్సీ జాబితాలో ఉండే కులాలకు ఎక్కువ తక్కువ అని వేరు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు అని తెలియజేసిందని, బీహార్ రాష్ట్రంలో ఈబీసీ కులంలో ఉన్నటువంటి తంతి తత్వ అనే సామాజిక వర్గం ఉపకులం ఎస్సీ జాబితాలో ఉన్నటువంటి సావాసి అనే షెడ్యూల్ కులంలో తంతి తత్వ అనే సామాజిక వర్గాన్ని షెడ్యూల్ కులాల్లో కలిపేశారు. బీహార్ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని 2015 సంవత్సరంలో జస్టిస్ శ్రీ విక్రమ్నాథ్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్, జస్టిస్ మిశ్రాతో కూడిన ధర్మాసనం స్పష్టంగా బీహార్ ప్రభుత్వానికి తెలియజేసిందని, భారత రాజ్యాంగం ఆర్టికల్ 341 ప్రకారం క్లాస్ వన్‌లో ఉన్నటువంటి ఎస్సీ జాబితా కులాల్లో ఎక్కువ తక్కువ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి అధికారం లేదని అత్యంత న్యాయస్థానం సుప్రింకోర్టు స్పష్టంగా తీర్పు తెలియజేసిందని, గతంలో ఇచ్చినటువంటి అత్యున్నత న్యాయస్థానం సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పులను పరిగణలోకి తీసుకోకుండా కేవలం రాజకీయ లబ్ది కోసం అత్యవసరంగా కమిటీలు వేసి మాల మాదిగలను కానీ మిగతా 59 ఉపకులాలు కానీ దేశంలో ఉండే 1126 ఉపకులాలు కానీ ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పడం భారత రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ చింతల దానమ్మ, జిల్లా అధ్యక్షుడు పబ్బతి డేవిడ్, శాస్త్రీలక్ష్మయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు జేష్ట్యాది భాస్కర్, జిల్లా మాల మహానాడు తప్పెట లాజర్, రత్నరాజు, జీకే జ్యోతి, సురేష్, శరత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె మండల బోయ, వాల్మీకి సంఘ అధ్యక్షుడిగా మధు

**తంబళ్లపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

ఏపీ వాల్మీకి, బోయ సంఘం తంబళ్లపల్లె మండల అధ్యక్షులుగా పరసతోపు పంచాయతీ బోయపల్లెకు చెందిన టి.మధు నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీవీబీఎస్ రాష్ట్ర హై పవర్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ దశాబ్దాలుగా వాల్మీకి, బోయలు అన్ని రంగాల్లో వెనకబడ్డారని వారి సంక్షేమం కోసం రాష్ట్ర సంఘం నాయకుల సలహాలు, సూచనలతో మా చిరకాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని ధీమాగా చెప్పారు. తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన సంఘ రాష్ట్ర నాయకులు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. మధు ఎంపికపై మండలంలోని బోయ, వాల్మీకి సోదరులు హర్షం వ్యక్తం చేశారు.

## దళిత సమాజాభివృద్ధికి సుప్రింకోర్టు తీర్పు దోహదం

**రాజంపేట అర్బన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**



ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రింకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు దళిత సమాజ అభ్యున్నతికి ఎంతో దోహదం చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగంట రమేష్ నాయుడు అన్నారు. సుప్రింకోర్టు తీర్పును బిజెపి స్వాగతిస్తుందన్నారు. గురువారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో సుప్రిం కోర్టు తీర్పు తర్వాత దళిత నేతలతో కలిసి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగింది. అలుపెరగని పోరాటయోధుడు మందకృష్ణ మాదిగకు రమేష్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై చారిత్రాత్మక తీర్పు అన్నారు. ఈ తీర్పుతో ప్రధాని నరేంద్రమోడి ఎస్సీ వర్గీకరణకు ఇచ్చిన హామీ కల సహకారం కానుంది అని అన్నారు. అనంతరం మిఠాయిలు తినిపించుకొని ఒకరికొకకు ఆనందం వ్యక్త పరచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.హరిప్రసాద్, రైల్వేకోడూరు అసెంబ్లీ కో కన్వీనర్ గాజుల శ్రీనివాసులు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.పాపయ్య, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ, బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బిజెపి నాయకులు రెడ్డయ్య, లక్ష్మి నారాయణ, జె.చిన్నయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు సంస్కృతిని కాపాడుదాం

**పీలేరు,ఆగస్టు 01 ప్రభాతవార్తః**



పట్టిన గంటలోపు ప్రతి శిశువుకు ఇచ్చే ముర్రుపాలుతొలి వ్యాధి నిరోదక టీకాగా ఉపకరిస్తుందని తలపుల పీహెచ్‌సీ వైద్యులు రమేష్‌రెడ్డి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా తలపుల అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శిశువు పుట్టిన అర్ధగంట లోపు ఇచ్చే ముర్రుపాలలో ఏ,సీ,డి,ఈ, కే విటమిన్లు, ప్రొటీన్లు, మినరల్స్, క్రొవ్వులు, చక్కెర పదార్థాలు మొదలగు బిడ్డకు కావలసిన సమతుల్య ఆహారం పుష్కలంగా ఉండటమే కాకుండా బలమైన వ్యాధి నిరోధక శక్తి ముర్రుపాల ద్వారానే లభిస్తాయని, నీళ్ల విరోచనాలు, శ్వాసకోశ , ఎలర్జీ, మలబద్ధకం, కడుపునొప్పి, తదితర అంటువ్యాధులని నిరోధించి బిడ్డ మేధస్సును అభివద్ధిని ప్రతిభను తల్లిపాల వలన వద్ధి చెందుతాయని డాక్టర్ తెలిపారు. తల్లిపాలు ఎంతో మేలు, అని నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ వీధుల గుండా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈ కొండయ్య, కష్ణయ్య, నాగవేణి, అంగన్‌వాడీ, ఆశ, కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు, పాలిచ్చు తల్లులు పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టరేట్ ఘటనపై 4న బాధితులతో సదస్సు

**మదనపల్లె, ఆగస్టు 1 ప్రభాతవార్త :**



సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన అగ్ని ఘటనలో నష్టపోయిన బాధితులతో ఈనెల 4న రాజ్‌భవన్ పంక్షన్‌హాలు నందు సిపిఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులు కాల్చివేసిన ఘటనలో ఉన్నతస్థాయి అధికారులపై విచారణ జరపాలన్నారు. దర్యాప్తు అధికారిగా పూర్వపు జిల్లా కలెక్టర్ గిరీషాను నియమించాలన్నారు. అధికారులతో పాటు కబ్జాదారులను అరెస్టు చేయాలన్నారు. భూ కబ్జాదారులు రెవెన్యూ అధికారులతో కలసి రికార్డులు గోల్‌మాల్ చేశారని ఇది ఎక్కడ భయట పడుతుందోనని పథకం ప్రకారం కాల్చివేశారన్నారు. ఈ సదస్సులో కబ్జాదారులతో సమస్యలు ఎదుర్కొంటున్న బాధితులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణప్ప, సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి, మాధవరెడ్డి బాధితులు శివరామిరెడ్డి, సయ్యద్‌షావల్లి, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ వర్గీకరణ హర్షణీయం

**బద్వేలు అర్బన్, ఆగస్టు 1 (ప్రభాతవార్త):**



సుప్రింకోర్టు ఎస్‌సీలను ఎ,బీ,సీ,డీ వర్గాలుగా వర్గీకరించడం హర్షణీయమని ఆయా ప్రజా సంఘాల నాయకులు గురవయ్య, వెంకటసుబ్బయ్య, ప్రసాద్‌లు పేర్కొన్నారు. గురువారం సుప్రింకోర్టు తీర్పును స్వాగతిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ టపాసులు కాల్చరు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొడుగునూరు ప్రతాప్, రంగనాయకులు, భాస్కర్, శ్రీను, చెన్నయ్యా, గురవయ్య, కృష్ణ, రవీంద్ర, సి.వి.రమణ, సుందరయ్య, ప్రకాష , జాలరాజన్న, దానమయ్య పాల్గొన్నారు.

## ఔషధ నాణ్యత రంగంలో ఫార్మకాలజీ విభాగం కీలకం

**రాజంపేట అర్బన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

ఔసధ నాణ్యత రంగంలో ఫార్మకాలజీ విభాగం చాలా గొప్పదని ఎందుకంటే ఔషధాన్ని వాటి పనితీరు కనుగొన్న తర్వాత వాటిని మార్కెట్లోకి విడుదల చేస్తారని ఏయూ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ కే.ఈశ్వర్ అన్నారు. ఔషధ శాస్త్రం పరిశోధనపై అవగాహణ సదస్సు స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో గురువారం జరిగింది. సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత అధ్యక్షత వహించారు. ఔషధాన్ని మరియు వాటి ఫార్మేషన్స్ కనుగొన్న తర్వాత వాటిని మానవ శరీరంలో పనితనం నిర్దేశించక ముందు ఔషధ గుణాలను జంతువులపై ప్రయోగిస్తారు. కనుక ఆ జంతువులపై పరిశోధన అనే భావం పూర్తిగా ఫార్మకాలజీ వారు చేసే పరిశోధన అని అన్నారు. ప్రస్తుత రోజుల్లో జంతువులపై పరిశోధన సిమిలేషన్ ల్యాబ్‌లో కూడ విధ్యార్థులకు అభ్యసించే విధంగా రూపుదిద్దారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టస్ పి.ద్వారకానాధ్ రెడ్డి, ఆర్.ప్రదీప్‌కుమార్, డాక్టర్ సి.సూర్యప్రకాష్ రెడ్డి, వి.చిన్ని కృష్ణయ్య, ఎస్.సుధాకర్ పాల్గొన్నారు.

## ఒకటవ తేదినే పింఛన్ చేతికందితే ఆ సంతోషమే వేరు

**రాజంపేట అర్బన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

ఒకటవ తేది రాగానే పెన్షన్ డబ్బులు చేతికి ఇచ్చినప్పుడు అవ్వా తాతల కళ్లల్లో కనబడే ఆనందం వెల కట్టలేనిది అని మాజీ మున్సిపల్ చైర్మెన్, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి అన్నారు. వారు ఆగస్టు నెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో బోయాపాలెం 1, బోయపాలెం 2,మహబూబ్ నగర్‌లో ఇంటింటికి వెల్లి లబ్దిదారులకు దగ్గరుండి పెన్షన్లు అందజేశారు. ప్రతి నెల దాదాపు 2750కోట్ల రూపాయలు పెన్షన్ల కోసం ఈ ప్రభుత్వం కేటాయిస్తోందని అన్నారు. ఒక పక్క రాష్ట్రంలో సంపద లేకున్నా, సంపద సృష్టించే మార్గాలు తయారు చేస్తూనే మరో పక్క ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకటవ తారీఖు రాగానే పెన్షన్‌లు అందించడమంటే మామూలు విశయం కాదని అన్నారు. ఇలా చేయడం కేవలం ఒక్క విజనరీ చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యం అవుతుందని తెలియజేశారు. పెన్షన్ డబ్బులు తీసుకునే ప్రతి ఒక్కరూ చంద్రబాబు చల్లగా ఉండాలని దీవించినప్పుడు చాలా సంతోషంగా ఉంటుందని ఈ సంధర్బంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మల్లెల సురేంద్ర, వీఆర్వో విజయ్‌కుమార్, సెక్రటరీ కవిత, ఆనంద్, గంగయ్య, మేకల కృష్ణమూర్తి, బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పులివెందుల రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త :**



ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమీషనరు రమణారెడ్డిలు అన్నారు. పులివెందులలోని చందమామ డాబా వెనుకవైపు ఉన్న వర్షపునీటిలో గురువారం గంబూషియా చేపలను వారు వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఇంటి చుట్టుపక్కల మొక్కలను, కంపచెట్లను తొలగించుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అపరిశుభ్రంగా ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లు

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

అపరిభుభ్రంగా ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లు ఉన్నాయని ఆహారం నాణ్యత లేదని, మరుగుదొడ్లు, గదులు పరిశుభ్రంగా లేవని ఏఐబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ జగన్ నాయక్ ఆరోపించారు. గురువారం ఆయన ఏఐబీఎస్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అధికారులు నిద్రమత్తులో ఉన్నారని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని ఆయన కోరారు. హాస్టల్ లోపల ఎక్కడ పడితే అక్కడ చిందరవందరగా ఉన్న పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ నాయక్, కుళాయప్ప నాయక్, గంగరాజు పాల్గొన్నారు.

## రోడ్డును పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ



**జమ్మలమడుగు, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

పట్టణంలోని డీఎస్పీ బంగ్లా వద్ద రోడ్డును గురువారం మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పరిశీలించారు. స్పీడు బ్రేకర్ ఎత్తుగా ఉన్నందున రాత్రి వేళల్లో రాకపోకలలో ప్రమాదాలు జరుగుతున్నాయని నేషనల్ హైవే ఇంజినీరు సురేంద్రనాథ్‌రెడ్డికి ఎత్తుగా ఉన్న రోడ్డును చూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**చిట్వేలి, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



బిడ్డకు తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం నుంచి ఏడు రోజుల పాటు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు ఐసీడీఎస్ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. కేఎస్ అగ్రహారంలో అతిథులుగా పాల్గొన్న ప్రాజెక్టు సీడీపీవో రాజేశ్వరి స్థానిక ప్రభుత్వ వైద్యులు డా.అన్సారీలు మాట్లాడుతూ ప్రపంచంలో కల్తీ లేని ఆహారం ఏదైనా ఉందంటే అది తల్లిపాలేనన్నారు. వ్యాధి నిరోధకత ఉన్న ముర్రుపాలు అమృతంతో సమానమని, పుట్టిన వెంటనే బిడ్డకు తాపించాలని వారన్నారు. తల్లిపాలు బిడ్డకు బలవర్ధక ఆహారమని తల్లి బిడ్డల బాంధవ్యాన్ని పెంచుతాయన్నారు. పాలు ఇవ్వడం ద్వారా రొమ్ము క్యాన్సర్, గర్భకోశ వ్యాధుల నుంచి తల్లి రక్షణ పొందవచ్చన్నారు. అంతరాలు లేకుండా అందరికీ తల్లిపాల మద్దతు అనే నినాదంతో 2024 తల్లి పాల వారోత్సవాలను డబ్ల్యూహెచ్‌వో యూనిసెఫ్ నిర్వహిస్తోందన్నారు. అలాగే నగిరిపాడు ఉప్పరపల్లిలో గ్రేడ్–1 సూపర్ వైజర్ వసుంధరమ్మ, కేకే వడ్డిపల్లి, చిట్వేలి–1,3 అంగన్వాడీ కేంద్రాలలో సీడీపీవోతో పాటు గ్రేడ్–1 సూపర్‌వైజర్లు విశాలాక్షి, సురేఖ రాణి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ విజయకుమారి, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు గర్భవతులు, బాలింతలు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్తు శాఖ ఈఈ గంగాధర్‌కు ఘన సత్కారం

**తంబళ్లపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

మదనపల్లి విద్యుత్తు శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు గంగాధర్‌కు గురువారం తంబళ్లపల్లె నియోజకవర్గంలోని విద్యుత్తు శాఖాధికారులు దుశ్శాలువాలు, పూల బొకేలతో ఆయనకు ఘన సత్కారం చేసి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈఈ గంగాధర్ మాట్లాడుతూ మదనపల్లి, తంబళ్లపల్లె నియోజకవర్గాల పరిధిలో ఏడీగా గతంలో విద్యుత్తు శాఖ సేవలు అందించిన అనుభవం ఉందని అందరూ సుపరిచితులేనని తమ శాఖకు చెందిన ఉద్యోగులు ఉద్యోగ దర్మంలో భాగంగా రైతులు, వినియోగదారులకు సేవలు అందించడానికి తనకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో తంబళ్లపల్లె ఏఈ శేషు, లైన్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, లైన్‌మెన్లు, అసిస్టెంట్ లైన్‌మెన్లు, విద్యుత్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరుకు రోడ్డుతో ఇక్కట్లు

కడప కార్పొరేషన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:



కడప నగరంలో కొన్ని వీధుల రోడ్లు ఆక్రమణకు గురవుతున్నాయి. దారులను ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. వాహనదారులు వెళ్లాలంటేనే ఇబ్బంది పడుతున్నారు. ఎన్జీవో కాలనీలోని గంగమ్మ గుడి వద్ద ఉన్న దారిలో కొంత బాగాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మించడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వైకాపా నాయకుల అండదండలతో నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. 50 అడుగులు ఉండాల్సిన రోడ్డు 15 అడుగులకు కుంచించుకుపోయి విద్యా మందిర్ హైస్కూలు మరో పక్క నారాయణ కళాశాల సమయాలలో విద్యార్థులు ఆ దారిగుండా వెళ్లడానికి తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రోడ్డులో ఉన్న ఆక్రమణలు తొలగించాలని కార్పొరేషన్ అధికారులను పలువురు కోరుతున్నారు.

## ఎస్సీ వర్గీకరణపై హర్షం

కడప కార్పొరేషన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ సమర్థనీయమని దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కడప నగరంలోని కలెక్టరేట్‌లోని అంబేద్కర్, మహావీర్ సర్కిల్లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దండు రామకృష్ణ, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్‌లు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగాల్లో వర్గీకరణ అవసరమే అని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు వెలువరించిందన్నారు. దీని వల్ల వెనకబడిన వర్గాల వారికి మేలుజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డీఈఈ వేణు గోపాల్, టీడీపీ నేత గోవర్ధన్‌రెడ్డి, ఎంఈఎఫ్ గౌరవాధ్యక్షులు గొల్లపల్లి భాస్కరరావు, జిల్లా అధ్యక్షులు కేఎన్ రాజు, జిల్లా అధికార ప్రతినిధి కె.మాతయ్య బాబు మాదిగ, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు డి. మాతయ్య, స్వర్ణలత పాల్గొన్నారు.

## పండగలా పింఛన్లు పంపిణీ

కడప కార్పొరేషన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:



కడప జిల్లా వ్యాప్తంగా పింఛన్ల లబ్దిదారుల ఇళ్ల వద్ద జాతర నెలకొంది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు నగరంలోని 28వ డివిజన్‌లో మాజీ డిప్యూటీ మేయర్ టీడీపీ నేత ఆరీఫుల్లా ఆధ్వర్యంలో పింఛను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మీజ డిప్యూటీ మేయర్ టీడీపీ నేత ఆరీఫుల్లా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛను రూ.3వేల నుంచి రూ.4వేలు పెంచడం హర్షనీయమన్నారు. ఆగస్టు 15వ తేదీ అన్నా క్యాంటీన్లు ప్రారంభం కాబోతున్నాయన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసి త్వరలోనే మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు బి.అబ్దుల్లా, సుబ్బరాయుడు, కుమార్ బాషా, అల్లా బకాస్, జీమ్ బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

పీలేరు, ఆగస్టు 01 ప్రభాతవార్తః



స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ మహిళా కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని, వేతనాలు సకాలంలో అందేలా చేడాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. పీలేరులో నూతనంగా నిర్మించిన వందపడకల ఆసుపత్రిని తొలిసారి సందర్శించారు. వైద్యులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు, స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కాంట్రాక్టరును పిలిచి వారికి వేతనాలు సమయానికి ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రి ఆవరణంలో పోలీసు చెక్‌పోస్టు కావాలని వైద్యులు కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వాసుపత్రి అభివద్దికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారం చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో వంద పడకల ఆసుపత్రి మంజూరైనట్లు వైద్యులకు గుర్తుచేశారు. ప్రభుత్వాసుపత్రిలో మధ్యాహ్నం నుంచి వైద్యులు ఉండరని నా దష్టికి వచ్చిందని సమయ పాలన పాటించి రోగులకు అన్ని వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండి వైద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి బెజవాడ దినేష్, రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి బాబురెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్లు సురేంద్ర, భారతి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాకీ తీర్చలేదని నేతన్నపై హత్యాయత్నం

మదనపల్లెక్రైం, ఆగస్టు 1 ప్రభాతవార్త :

చేసిన బాకి తీర్చలేదని నేతన్నపై మగ్గాల యజమాని హత్యాయత్నంకు పాల్పడిన సంఘటన మదనపల్లెలో కలకలం రేపుతోంది. స్థానిక బయ్యారెడ్డి కాలనీలో నివాసం ఉన్న నాగేంద్ర(46) నీరుగట్టువారిపల్లెకు చెందిన రాజారెడ్డిశ్యామల వద్ద కూలి మగ్గాలు నేచేవాడు. ఈ క్రమంలో యజమాని నుంచి అడ్వాన్స్ తీసుకొన్నాడు. దీంతో యజమానికి బాకీ చెల్లించకుండా నాగేంద్ర మరో మగ్గాల యజమాని వద్దకు కూలిపనికి వెళ్ళాడన్న నెపంతో బుధవారం రాత్రి నీరుగట్టువారిపల్లెలోని రింగురోడ్డులో నాగేంద్ర ఉండగా రాజారెడ్డి, శ్యామల, కొడుకు కార్తీక్‌లు నాగేంద్రను పట్టుకొని ఓ రూములో బందించి పైచాచికంగా కొట్టి హత్యాయత్నంకు పాల్పడ్డారు. స్థానికులు బాధతున్ని జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు.

## ప్రజాసంక్షేమమే చంద్రన్న ధ్యేయం :ఎమ్మెల్యే

రామసముద్రం, ఆగస్టు 1 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సిఎం పదవి చేపట్టిన రోజునుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో పెన్షన్ పెంపు అమలుకు మొదటి సంతకం చేశారని ఆయన గుర్తు చేశారు. మండలంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా చెంబకూరు, కాప్పల్లె, పెద్దకుప్పల్లె, పలు గ్రామ పంచాయితీల్లో పెన్షన్లు పంపిణీచేశారు. రాబోయే రోజుల్లో అర్హులైన పేదలకు ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్లు, నిరుద్యోగులకు భృతి తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. అనంతరం స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌గౌడు, నాదేళ్ళ విద్యాసాగర్, రాటకొండ మధుబాబు, కొండూరు నారాయణరెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్, క్రిష్ణంరాఉ, రమణప్ప, కోవా క్రిష్ణకుమార్, జైకుమార్, ఇంజం వెంకటరమణ, నాగరాజు, శంకర్, మూర్తి, రామక్రిష్ణ, శివారెడ్డి,కిట్ట, డిష్ క్రిష్ణప్ప, శ్రీనివాసులు, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు వారోత్సవాలు ప్రారంభం

రామసముద్రం, ఆగస్టు 1 ప్రభాతవార్త :

మండలంలో తల్లిపాలు వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. 1వ తేదినుంచి 7వ తేది వరకు ఈ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ సుజాత తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించడం జరగుతుందన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భవతులు, బాలింతలకు వివరించడం జరుగుతుందన్నారు.పురిటిబిడ్డకు తల్లిపాలు ఎలా పట్టించాలి, మొదటి టీకా, తల్లిపాలు ముర్రుపాలు, వ్యాధి నిరోధక శక్తి అనేది ఎక్కువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాతతో పాటు సూపర్‌వైజర్ చంద్రకాంతమ్మ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి సంబరాలు

బి.కొత్తకోట, ఆగస్టు 1 ప్రభాతవార్త :

అన్నమయ్యజిల్లా బి.కొత్తకోట జ్యోతి బస్టాండు నందు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం ఇచ్చిన తీర్పుతో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరిపారు. పట్టణంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము వెంకటేశ్వర్లుమాదిగ మాట్లాడుతూ గత 30ఏళ్ళుగా మందక్రిష్ణమాదిగ నాయకత్వంలో మాదగలంతా అలుపెరగని ఉద్యమాల పోరాట ఫలితమే సుప్రీంకోర్టు తీర్పుకు నిదర్శమని అన్నారు. ఇందులోభాగంగానే అంబేద్కర్ విగ్రహానికి, మందక్రిష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2004 నవంబర్ 5న ఎస్సీ వర్గీకరణను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజున మందక్రిష్ణ మాదిగ మాట్లాడుతూ ఎప్పటికైనా ధర్మం, న్యాయం గెలుస్తుందని చెప్పడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ సాధించిన విజయం ఎన్నో సామాజిక న్యాయ ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఊపిరి పోసిందని గుర్తు చేశారు. ఈ తీర్పుతో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, అగ్రకుల పేద వర్గాల్లోని పేదల హక్కులకోసం మరో పోరాటానికి ఎమ్మార్పీఎస్ నాయకత్వం వహిస్తొందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భవాని వెంకటేష్, పలక రవి, తోలు అంజినేయులు, మల్లిమొగ్గ వెంకటరమణ, ఓబులేసు, గంగులప్ప, ఇల్ల రమణ, రామాంజులు, సొట్ట సురేంద్రబాబు, శరత్, దేవుడు నాగరాజు, ప్రకాస్‌గౌడ్, సురేష్, వేణు, రంగప్ప, ఎంఆర్‌పిఎస్ నాయకులు సురేంద్ర, పురుషోత్తం, రాజు, ముని, ఆంజి, కళ్యాణ్, వెంకటేష్, కళ్యాణ్, శ్రీనాథ్, గణేష్‌లు పాల్గొన్నారు.

## పెన్షన్లు సక్రమంగా అందించడమే ప్రభుత్వ ధ్యేయం

పీలేరు,ఆగస్టు 01 ప్రభాతవార్తః



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్దిదారులకు అందజేయడమే ధ్యేయమని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని లక్ష్మీపురం, మోడల్‌కాలనీలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై లబ్దిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ అందించడమే కూటమి పార్టీల ధ్యేయమన్నారు. ఎన్నికల్లో సీఎం నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల్లో పెన్షన్ పథకం ఒకటన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఒక్కరోజులోనే 98శాతం పెన్షన్ల పంపినీ పూర్తిచేయడం జరిగిందని చెప్పారు. రెండో నెలలోనూ అదే తరహాలో అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని సాంకేతిక సమస్యలు ఎదురై ఎక్కడైనా పెన్షన్లు పంపినీ ఆగితే ఆ మరుసటి రోజు వంద శాతం పంపిణీ పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, పీలేరు ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, మాజీ జడ్పీటీసీ డాక్టర్ మల్లెల రెడ్డిబాషా, తెదేపా నాయకులు అమర్నాథ్‌రెడ్డి, కోటపల్లె బాబురెడ్డి, పురం రామమూర్తి, రమణారెడ్డి, రెడ్డిబాష, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పుపై ఎమ్మార్పీయస్ అనుబంద సంఘాలు సంబరాలు

పీలేరు, ఆగస్టు 01 ప్రభావార్తః



అభినవ అంబేద్కర్ మహాజన నేత మందకష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక న్యాయ సిద్దాంతమైన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం గత 30 సంవత్సరాల నుంచి అకుంఠిత దీక్షతో జరుగుతున్న నేపథ్యంలో గురువారం భారతదేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమని రాష్ట్రాలు వర్గీకరణ చేసుకునే హక్కు ఉందని 7బెంచెస్ విస్తత దర్మాశనం తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఎంఎస్‌పీ పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో పీలేరులో ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పీ, ఎంఈఎఫ్, వీహెచ్‌పీఎస్ అనుబంధ సంఘాల నాయకులతో పీలేరు పట్టణంలో ప్రచార రథంచే పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మందకష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీయస్ ఉద్యమానికి యావత్ సమాజం ప్రజలు అండదంగలు ఉన్నాయని, ఈ రోజు సుప్రీంకోర్టు ద్వారా వచ్చిన విజయం ఎమ్మార్పీయస్ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు ఉద్యమ కారులందరికి అంకితమని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గండికోట వెంకటేష్, రెడ్డెప్ప, వెంకటరమణ, వెంకటాచలపతి, నాగేశ్వర రావు, గురవయ్య, విశ్వనాధ్, చరణ్, రాజేష్, వంశి, రమణ, వెంకటరమణ, హుస్సేనయ్య, భాస్కర, శ్రీరాములు, రమణ, రెడ్డికుమార్ నరసింహ, రవీశ్వర, భాస్కర, నాగరాజ, రమణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులతో ఎమ్మెల్యే కారుకు డీజిల్ పట్టించడం దురదష్టకరం

పీలేరు, ఆగస్టు 01 ప్రభాతవార్తః



పంచాయతీ నిధులు దాదాపు రూ.3కోట్లు నిదులు దుర్వినియోగంపై తెదేపా ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పెద్ద ఎత్తున మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలిసారిగా పీలేరు పంచాయతీ కార్యాలయంకు విచ్చేశారు. అక్కడ జరిగే అవకతవకలు మూడు కోట్ల వరకు నిధులు పక్కదోవ పట్టడంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల దగ్గర వెట్టిచాకిరి చేయించి నిధులు పక్కదోవ పట్టించి వైసీపీ నాయకుల కుటుంబ సభ్యులపై పెట్టి నిధులు దుర్వినియోగం చేయడం ఏమిటని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కారుకు పంచాయతీ నిధులతో డీజిల్ పట్టించడం దురదష్టకరమన్నారు. పంచాయతీ నిధులు వాడుకున్న అవినీతి సొమ్మును కచ్చితంగా ఎంక్వైరీ వేపించి కఠిన చర్యలు తీసుకుంటామని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో నేను ప్రజల దగ్గరికి వెళ్లినప్పుడు నా దష్టికి కొన్ని సమస్యలు వచ్చాయని ఇక్కడ వార్డు మెంబరు ఎవరు అని ప్రశ్నించగా తెలియదని చాలా మంది ప్రజలు అన్నారన్నారు. ప్రజా స్వామ్య పద్దతిలో ఎన్నికలు జరిగితే ఎవరు వార్డు మెంబరు, ఎవరు సర్పంచి తెలిసేదని, అలా కాకుండా దౌర్జన్యంగా ప్రతి పక్షాలపై దాడులకు పాల్పడి బెదిరించి కుర్చీ మీద కూర్చోవడం పద్దతి కాదన్నారు. ఎవరిపైన కక్షసాధింపు చర్యలు ఉండవని జరిగిన అవినీతిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. పంచాయతీ అభివద్దికి సామరస్యంగా సమిష్టి కషితో అందరూ కషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓ గురుమోహన్, సర్పంచి జీనత్‌షఫీ, పంచాయతీ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## మైనార్టీలలో విద్యాచైతన్యం రావాలి : ఎమ్మెల్యే

మదనపల్లె, ఆగస్టు 1 ప్రభాతవార్త :



మైనార్టీల్లో విద్యా చైతన్యం రావాలని, ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో టీచర్ ఎలిజిబులిటి టెస్టు(టెట్) ఉచిత శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో రాణించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 19 కేంద్రాల్లో టెట్ ఉచిత శిక్షణా కేంద్రాలను స్థాపించడం జరిగిందన్నారు. 45రోజులు పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా స్టడీమెటీరియల్ కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి శిక్షణకు వచ్చే అభ్యర్థుల కోసం ఎమ్మెల్యే సొంత నిధులతో వసతి, భోజన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, రూటా రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్‌ఖాన్, కోర్సు డైరెక్టర్ ఎస్.షాజహాన్, ఉపాధ్యాయులు ఇస్మాయిల్, హ్యూమన్, డిఈ గంగాధర్, కౌన్సిలర్లు కరీముల్లా, విద్యాసాగర్, షరీఫ్, అక్బర్‌ఖాన్, దాదు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ సంబరాలు

మదనపల్లె, ఆగస్టు 1 ప్రభాతవార్త :



ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం ఇచ్చిన తీర్పుతో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరిపారు. ఎంఎస్‌పి పట్టణ ఇన్‌చార్జ్ వై.రాజా, ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆరేటి వాసుల ఆధ్వర్యంలో పట్టణంలో ఎమ్మార్పీఎస్‌చే బైక్‌ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా అంబేద్కర్ విగ్రహానికి, మందక్రిష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా ఎంఎస్‌పి జాతీయ నాయకులు నరేంద్రమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వై.రవిమాదిగలు మాట్లాడుతూ 2004 నవంబర్ 5న ఎస్సీ వర్గీకరణను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజున మందక్రిష్ణ మాదిగ మాట్లాడుతూ ఎప్పటికైనా ధర్మం, న్యాయం గెలుస్తుందని చెప్పడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ సాధించిన విజయం ఎన్నో సామాజిక న్యాయ ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఊపిరి పోసిందని గుర్తు చేశారు. ఈ తీర్పుతో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, అగ్రకుల పేద వర్గాల్లోని పేదల హక్కులకోసం మరో పోరాటానికి ఎమ్మార్పీఎస్ నాయకత్వం వహిస్తొందన్నారు. ఈ విజయం వెనుక ప్రధాని మోడీ, హోంమంత్రి అమీత్‌షా, మాజ ఉపరాష్ట్రపతి వెంకటయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంపై అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్, ఆర్‌డిఎస్.రమణ, రెడ్డినారాయణ, బండ్రేవు రమణ, కౌన్సిలర్ ప్రసాద్, నరసింహా, మనోజ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవ్వా తాతల మోములో సంతోషం నింపిన నారా చంద్రబాబు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 1, ప్రభాతవార్త:



అవ్వా తాతల మోముమలో ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు సంతోషం నింపారని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్‌బాబు అన్నారు. గురువారం ఆయన 27వ డివిజన్‌లో వృద్దులకు, వితంతువులకు తదితరులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవమీర్‌బాబు మాట్లాడుతూ సీఎం రూ.3వేలు పింఛను రూ.4వేలకు పెంచడంతో వృద్దులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. చెప్పినట్లుగానే పింఛను పెంచి ఇవ్వడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, కడప తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## పెంక్షన్ల పంపిణీలో పాల్గొన్న టిడిపి ఇంచార్జ్ జయచంద్రారెడ్డి

పెద్దమండ్యం ఆగస్టు 1 ప్రభాతవార్త



ఎన్టీఆర్‌భరోసా పెంక్షన్ల పంపిణీ గురువారం ఆరు గంటలకే సచివాలయ ఉద్యోగులచే లాంచనంగా ప్రారంభించారు. 3వేల పెంక్షన్‌ను నాలుగు వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబుదేనని టిడిపి ఇంచార్జ్ జయచంద్రారెడ్డి అన్నారు. శివపురం, సిద్దవరంలో పెంక్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలతో సమావేశమై మంటలంలోని స్థితిగతులను తెలుసుకున్నారు. రానున్న పాఠశాలల కమిటీ ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీడ్ మల్లాకార్జుననాయుడు, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి మనోహర్‌నాయక్, మాజి మండల అధ్యక్ష్యుడు సిద్దవరం ప్రసాద్, ఎంపిటీసి రుక్మాగధరెడ్డి, బాబ్‌జాన్, సయ్యద్‌షావల్లి, గల్లానారాయణ, చిన్నరెడ్డిబాషా, ఖయ్యూం, హాషీం సాహెబ్, నాగేశ్వర్‌రెడ్డి, టిడిపి, బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణవీధిలో 5 గంటలకే పెంక్షన్ల పంపిణీ ప్రారంభం

పెద్దమండ్యం ఆగస్టు 1 ప్రభాతవార్త



ప్రభుత్వంఎన్టీఆర్ భరోసాపెంక్షన్లను ప్రతిష్టాత్మకంగా వందశాతం పూర్తి చేయాలన్న సంకల్పంతో సచివాలయ ఉద్యోగులచే గురువారం చేపట్టిందని ఎంపిడివో వెంకటరమణయ్య అన్నారు. పెద్దమండ్యం మండలంలో నికస్పా బ్రాహ్మణవీధిలో 5గంటలకే పెంక్షన్లపంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శి జగన్, వీధిలో మరియు మిటమాలపల్లెలో కార్యదర్శి జనార్దనలు పెంక్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండలంలోని అన్నిపంచాయితీలలో సచివాలయ సిబ్బందిచే 98శాతం పంపిణీ జరిగినట్లు తెలిపారు. కొన్నిచోట్ల సర్వర్లు పనిచేయక ఆలస్యం అయినా పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపిడివో తెలిపారు.

## బిడ్డకు తల్లి ముర్రుపాలు అమృతంతో సమానం

రామాపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త:



అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు అమృతంతో సమానమని లక్కిరెడ్డిపల్లె ఐసీడీఎస్ సీడీపీవో వై.పద్మావతి అన్నారు. మండలంలోని చిట్లూరు సెక్టార్ కుమ్మరపల్లి పంచాయతీ మిద్దకాడపల్లిలో గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు బిడ్డకు పట్టడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి తల్లికి రొమ్ము క్యాన్సర్ గర్భకోశ క్యాన్సరు రాకుండా నివారించుకోవచ్చన్నారు. బిడ్డకు తల్లులు ఏవిధంగా పాలు పట్టాలని అనే విషయాలపై సూచనలు చేశారు. బిడ్డకు ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వజర్లు తులసమ్మ, పద్మజారాణి, హుసేనమ్మ, సెక్టారులోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్‌గా జింకా అశోక్‌కుమార్

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 1, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ మెకానికల్ బ్రాంచ్ హెచ్‌ఓడీగా పనిచేస్తున్న జింకా అశోక్‌కుమార్ నూతన ప్రిన్సిపల్‌గా పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) చేపట్టారు. గతంలో ప్రిన్సిపల్‌గా ఉన్న జగదీశ్వరుడు పదవీ విరమణ పొందడంతో ఏపీ సాంకేతిక విద్య డైరెక్టర్ గుమ్మల గణేష్ కుమార్ ఆదేశాలతో ఆయన స్థానంలో అశోక్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కళాశాల హెచ్‌ఓడీలు, బోధన, బోధనేతర సిబ్బంది సహాయ సహకారాలు కోరారు.

## ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల పోరాటం ఫలించింది

జమ్మలమడుగు, ఆగస్టు 1, ప్రభాతవార్త:



దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తూ జమ్మలమడుగులో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ ఏపీ జెన్‌కో రాష్ట్ర అధ్యక్షులు సాల్మన్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలించిందన్నారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు పిచ్చికె బాబు మాట్లాడుతూ ఈ విజయం ఏ ఒక్కరికి అనుకూలం కాదని వ్యతిరేకం కాదని ఎస్సీ లోని అన్ని కులాలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. మంద కృష్ణ మాదిగకు ఉప కులాల రుణపడి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సింగరయ్య, నరసింహులు, బాల ఓబయ్య, చిన్నయ్య, నరసింహులు, చంద్రకుమార్, ఓబులేసు, దస్తగిరి, సుబ్బయ్య, ఓబయ్య సుబ్బరాయుడు, ప్రతాప్, రాంపుల్లయ్య, రామకృష్ణ, నాగరాజు, నాగన్న, రామాంజనేయులు, ప్రసాద్, మల్లేష్, బాలన్న, చంద్రశేఖర్, హరి తదితరులు పాల్గొన్నారు.

## జీఓ 117ను రద్దు చేయాలి తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం

లక్కిరెడ్డిపల్లె,ఆగస్టు 1,ప్రభాతవార్త:



విద్యావ్యవస్థ బాగుపడాలంటే పాఠశాలల విలీనానికి కారణం అయిన 117 జీవో కచ్చితంగా రద్దు కావాలని తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ.రామచంద్ర యాదవ్ కన్వీనర్ వీరాంజనేయులు గురువారం రాష్ట్ర యువజన క్రీడ రవాణా శాఖ మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనాలోచితంగా విడుదల చేసిన 117 జీవో వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులు, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని 6,7,8 తరగతులు ఉన్నత పాఠశాలల విలీనం కావడం వల్ల విద్యార్థులు కాలినడకతో ఉన్నత పాఠశాలలకు వెళ్లలేక బడి మానేశారని చెప్పారు. పాఠశాలల విలీనంతో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు వేల సంఖ్యలో రద్దు కావడం వల్ల డిఎస్సీలో టీచర్ పోస్టులు తగ్గాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బండపల్లి శ్రీనివాసులు సుధాకర్ రవికుమార్ ఉపాధ్యాయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనకు కృషి చేస్తా

లక్కిరెడ్డిపల్లె,ఆగస్టు 1 ,ప్రభాతవార్త:

ఎకీకృత సర్వీసులకు సాధనకు కృషి చేస్తానని రాష్ట్ర యువజన క్రీడ రవాణా శాఖ మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఎయూపిఎస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు నరసింహులు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలైనటువంటి నెలవారి పదన్నోతులు కల్పించి పాఠశాలల్లో ఉపాధ్యాయులు కొరత లేకుండా చూడాలని ఈ సందర్భంగా మంత్రి గారికి తెలియజేయడం జరిగినది అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ ఉద్యోగులకు బకాయిగా ఉన్నటువంటి ఏపీ జి ఎల్ ఐ పీఎఫ్ మరియు సిపిఎస్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు 90% క్యాష్ ను చెల్లించే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు మండల ఉపాధ్యక్షుడు సాయి చరణ్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్టకరం



బద్వేలు, ఆగస్టు 1 ప్రభాతవార్త :

పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు పట్టించినపుడే ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని సీడీపీవో శ్రీదేవి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పట్టణంలో అంగన్వాడీ కార్యకర్తలకు తల్లిపాల సంస్కృతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు తాగించాలని అపుడే బిడ్డ ఆరోగ్యంగా వృద్ధి చెందడానికి కారణమవుతుందన్నారు. మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే శ్రేయస్కరమన్నారు. 2 సంవత్సరాల వయసు లేదా వీలైనంత కాలం పాలు ఇవ్వడం వలన మంచి పోషణ పిల్లలకు వస్తుందన్నారు. తల్లిపాలు కొనసాగించకపోవడం వలన కలిగే నష్టాలపై మన దేశంలో 2019 సంవత్సరంలో జరిగిన అంతర్జాతీయ అధ్యయనంలో ప్రతి సంవత్సరం విరేచనాలు, నిమోనియాలతో సుమారు లక్షమంది 5 సంవత్సరాలలోపు పిల్లలు మరణిస్తున్నారని తెలుపుతున్నారు. ప్రతి ఏటా 34.7 మిలియన్లమంది పిల్లలు విరేచనాలకు 2.4 మిలియన్ల పిల్లలు నిమోనియా జబ్బుకు 40,382 మంది పిల్లలు ఊబకాయానికి లోనవుతున్నారు. ఇదే క్రమంలో తల్లిపాలు ఇవ్వకపోవడం వలన ప్రతి ఏటా సుమారు 7 వేలమంది తల్లులు రొమ్ముక్యాన్సర్‌తో 1700 మంది తల్లులు అండాశయ క్యాన్సర్‌తో, 87 వేలమంది తల్లులు షుగర్‌వ్యాధి బారిన పడుతున్నారు.ఈ విధంగా ప్రతి ఏటా తల్లుల జబ్బుల చికిత్సకు 727.18 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. సరైన పోషణ విధానాలు పాటించినట్లయితే పిల్లలలో అధికబరువు, ఊబకాయం, తద్వారా సంభవించే ఆహార సంబంధిత చక్కెరవ్యాధి, గుండెజబ్బు కొన్ని రకాల క్యాన్సర్ నివారించవచ్చన్నారు. ఎన్ని ఉపయోగాలు ఉన్నప్పటికీ మన దేశంలో తల్లిపాలు ఇచ్చే వారి సంఖ్య అంత ఆశాజనకంగా లేదన్నారు. ఇక నుంచైనా పిల్లలకు తల్లిపాలు ఇచ్చే సంస్కృతిని అలవాటు చేసే విదానం ప్రతి తల్లి శ్రద్ధ చూపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లక్ష్మీదేవి, సుబ్బలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం డ్యామ్ సందర్శనార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు

బద్వేలు అర్బన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :

శ్రీశైలం లోని మల్లికార్జున స్వామి ఆలయం మరియు శ్రీశైలం డ్యామ్ సందర్శన కొరకు బద్వేలు ఆర్టీసీ నుంచి ప్రత్యేక ఏర్పాటు బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం కురిసిన వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయం నిండు కుండలాగా ఉంటూ మరియు ప్రాజెక్టు వద్ద 10 గేట్లు ఎత్తడంతో ఆ నీటి ప్రవాహాన్ని తిలకించేందుకు ఈ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో బాగంగా శ్రీశైల బ్రమరాంబ మల్లికార్జున స్వామి, శిఖర దర్శనం, హఠకేశ్వర ఆలయం, సాక్షి గణపతి, పాతాళ గంగ, డ్యాం సందర్శన ఉంటాయని ఈ నెల 3,4,5 వ తేదిలలో ఉదయం 5 గంటలకు బస్సు బద్వేలు బస్ స్టేషన్‌నుంచి బయలు దేరుతుందని టికెట్ ధర ఆయా బస్సులను బట్టి రూ.650 మరియు 850 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు. వివరాలకు 9959225779, 738267104 నంబర్లను సంప్రదించాలన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మదనపల్లె, ఆగస్టు 1 ప్రభాతవార్త :



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గురువారం నియోజకవర్గంలో అధికారులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పెన్షన్‌దారుల ఇంటికి వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం వృద్ధులకు, వితంతులకు, దివ్యాంగులకు పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. రూ.4వేల పెన్షన్ తీసుకొన్న వృద్ధులు ఆనందోత్సవాల్లో ఉంటున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విదంగా అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం టిడిపినే అన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి త్వరలోనే నెరవేర్చుతారన్నారు. పెన్షన్లతో పాటు గ్రామాల్లో, వార్డుల్లో ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తినా సత్వరం పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కమీషనర్ ప్రమీల, ఎంఎండిఓ భానుప్రసాద్, నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్, రామాంజనేయులు, గుర్రప్పనాయుడు, ఎస్.ఎ. మస్తాన్, బాబునాయుడు, షరీఫ్, వేణు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## మాదిగల చిరకాల స్వప్నం సాధించడం చాలా సంతోషం

సుండుపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త:

మాదిగల చిరకాల స్వప్నమైన తీర్పు వెల్లడించిందని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పెద్దపల్లి శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం దాదాపు 2 దశాబ్దాలుగా సుప్రీం కోర్టులో నలుగుతోందని గురువారం ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ పట్ల ఇచ్చిన తీర్పును యావత్ దేశంలోని మాదిగలు అందరూ హర్శిస్తున్నారన్నారు. 1994లో ఎస్సీ వర్గీకరణ కోసం పుట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం గత 30 సంవత్సరాలుగా సుధీర్ఘ పోరాటాలు చేస్తూ ఎన్నో బలిదానాలు చేస్తూ అనేక త్యాగాలతో కూడిన పోరాటాలు చేసిందని గుర్తు చేవవారు. కృషి ఫలితమే నేడు ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఏపీ ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఆర్డినెన్స్ జారీ చేస్తూ మాదిగల వర్గీకరణ నెరవేర్చే విధంగా ముందుకు అడుగులు వేయాలని కోరారు.

# తల్లి పాలే బిడ్డలకు ఆరోగ్యం

ముద్దనూరు, ఆగస్టు 01, ప్రభాతవార్త:



ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 12 సచివాలయాల పరిధిలోని గ్రామాలలో గురువారం నాడు ప్రపంచ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం పై గర్భిణీలకు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతను గురించి అవగాహన కార్యక్రమాలు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉప్పలూరు కొలవలి గ్రామాలలో జరిగిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో ముద్దనూరు మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యతను గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తెలియజేశారు. తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటివని టీకా లాగా పనిచేస్తాయని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి, ముర్రు పాటు త్రాగించాలని తెలిపారు. తల్లి పాలలో పసుపు పచ్చని కొవ్వు పధార్థాలు ఉంటాయని వాటి ద్వారా ఎలాంటి అంటు వ్యాధులు, చర్మ వ్యాధులు, వాంతులు, విరేచనాలు రాకుండా కాపాడతాయని తెలిపారు. బిడ్డ పెరుగుదల, జ్ఞాపకశక్తి వ్యాధి నిరోధక శక్తి కలుగుతాయని అన్నారు. బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ రాకుండా కాపాడతాయని తెలిపారు. తల్లి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సుప్రియ, విజయకుమారి, గంగా జ్యోతి, సిహెచ్ఓ సురేఖ, ఉపాధ్యాయులు వేణుగోపాల్, అంగన్వాడీ టీచర్స్ వాసవాంబ, షహనాజ్, ఆశా కార్యకర్తలు మునిలక్ష్మి, శకుంతల, షబానా, అంగన్వాడి ఆయాలు, విధ్యార్ధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, అంగన్వాడి విధ్యార్థులు, గ్రామాల ప్రజలు, అన్ని సచివాలయాల వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్స్, ఆయాలు, పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ వర్గీకరణపై సుప్రింకోర్టు తీర్పు హర్షనీయం

పోరుమామిళ్ల, ఆగస్టు 1 ప్రభాతవార్త :



ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రింకోర్టు తీర్పు హర్షనీయమని బద్వేలు మాజీ ఎమ్మెల్యే, జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ కమలమ్మ పేర్కొన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ రిజర్వేషన్లు ఏ,బి,సి,డి,లుగా వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేసిన అనేక ఉద్యమాలకు నేడు సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూర్ నేతృత్వంలో ఏడు మంది సభ్యులతో కూడిన ఉన్నత న్యాయాధిపతుల సుధీర్ఘ వాదలన అనంతరం నేడు మాదిగ, మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సంక్షేమ రంగాలలో అన్యాయం జరుగుతుందని భావించిన సుప్రింకోర్టు ఆయా రాష్ట్రాలకు ఎస్సీ,ఎస్టీలను వర్గీకరించి న్యాయం చేయాలన్న తీర్పును స్వాగతిస్తున్నామన్నారు.

# తల్లి పాలకు మరో పాలు సరిరావు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:



ప్రపంచం తల్లి పాల వారోత్సవాల సందర్భంగా జిల్లా ఆసుపత్రి నందు గురువారం తల్లులకు అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఆనంద్ బాబు మాట్లాడుతూ ఈ తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు 1వ తేది నుండి 7వ తేది వరకు జరుగుతాయని, తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరిస్తారని, తల్లి పుట్టిన బిడ్డకు గంట లోపల ముర్రు పాటు తప్పకుండా తాపించాలని, ముర్రు పాలు అమృతంతో సమానం అని, మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారం అని, శిశువును న్యూమోనియా మరియు అతిసారి వ్యాధులను నుండి కాపాడుతుందని, పిల్లల మేధస్సును మెరుగు పరుస్తుందని, తల్లి మరియు బిడ్డ మధ్య బంధాన్ని పెంచుతుందని, తల్లి పాలు బిడ్డకు జీవనాధారం అని, తల్లిపాలు బిడ్డ శరీరానికే కాదు, తన మెదడుకు కూడ పోషణ ఇస్తుందని, తల్లి పాలకు సరిరావు మరే ఇతర పాలు, కాబట్టి తల్లిపాలను ఏ విధంగానూ తక్కువగా చూడవద్దని, మీ బిడ్డలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ఇవ్వాలని తెలిపారు. అలాగే శంకర రావు వీధి అంగన్వాడి కేంద్రం నందు అవగాహణ ర్యాలి మరియు సమావేశంలో డాక్టర్ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు తప్పకుండా ఇవ్వాలని, బిడ్డను అనేక వ్యాధుల నుండి కాపాడుతుందని, తల్లిపాలకు ఎటువంటి ప్రత్యామ్నాయం లేదని కాబట్టి ప్రతి బిడ్డకు తల్లి పాలు అందేలా చేయడమే మన సంకల్పం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హిమబిందు, జాన్సీ, సౌమిని, సాహితి, నర్సింగ్ సూపరింటెంట్ రాణెమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, డిపిఎంఒ శివశంకరయ్య, హెడ్ నర్సెస్, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# తల్లి పాలే బిడ్డకు తొలి పోషణ

ఖాజీపేట, ఆగస్టు 01, ప్రభాతవార్త:



మండలంలోని పుల్లూరు, పత్తూరు గ్రామంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ఘనంగా జరిపారని ఖాజీపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ముబీన్ పేర్కొన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సంధర్భంగా డాక్టర్ ముబీన్ మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం, పాలు ఇచ్చే తల్లులందరికి మద్దతు ప్రకటిద్దాం, తల్లి పాలు ఇవ్వడం ఎంపిక కాదు, అది నిబద్ధత అని ఆయన తెలియజేశారు. బిడ్డ పుట్టిన గంటలో తల్లి పాలు తాగించాలని డాక్టర్ గర్భిణీ మహిళలకు, బాలింతలకు తెలిపారు. తల్లి పాలు బిడ్డకు ఆరోగ్య వసంతం అని, ఒకే జీవనాధారం, తల్లి పాలకు సరిరావు మరే ఇతర పాలు, కాబట్టి తల్లి పాలు ఆరు నెలలు తప్పకుండా తాగించాలన్నారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లి(ముర్రుపాలు) అమృతం లాంటివి అని, బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని బిడ్డను అనేక రోగాల నుండి సురక్షతంగా ఉంచుతుంది. తల్లి పాలు బిడ్డ శరీరానికే కాదు తన మెదడుకి కూడ పోషణ ఇస్తుందని, నవజాత శిశువు యొక్క మొదటి ఆహారమైన తల్లి పాలతో ఉన్న పోషక గుణాలు ఏ ఇతర పాలలో ఉండవన్నారు. అనంతరం మండల ఆరోగ్య విస్తరణ అధికారి బి.నాగభూషణం మాటాడుతూ బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారం, తల్లి పాలు శిశువును న్యూమోనియ మరియు అతిసారా వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని, పిల్లల మేధస్సును మెరుగుపరచడంలో సహాయపడుతుందని, అధిక రక్తపోటు, మధుమేహం మరియు స్థూలకాయం వచ్చే అవకాశం తగ్గుతుందని, తల్లి పాలు ఇచ్చేవారిలో రొమ్ము, గర్భాశయం మరియు అండాశయ క్యాన్సర్ ప్రమాదం తక్కువగా ఉంటుందని, తల్లి బిడ్డ మధ్య బంధాన్ని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్స్ శోభన్ బాబు, కృష్ణ ప్రియ, యంఎల్ హెచ్‌పీ ఇందిర, ఏఎన్‌యం శాంతమ్మ, ఆశా కార్యకర్తలు సునీత, లక్ష్మీదేవి వసంతకుమారి, వసుంధరమ్మ, లక్ష్మిభాయ్, భాగ్యమ్మ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వరదను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యుత్ ఈఈ

ప్రొద్దుటూరు, ఆగస్టు 01, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు విద్యుత్ కార్యాలయానికి బదిలీపై వచ్చిన ఎక్సిక్యూటివ్ ఇంజనీరు కెవివి రమణారెడ్డి గురువారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ప్రొద్దుటూరు డివిజన్‌లో ఏఈగా డిఈగా పనిచేసిన అనుభవం రమణారెడ్డికి ఉంది. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్టర్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విధ్యార్థులు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:



అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ నందు "స్కూల్ ఐ స్క్రీనింగ్" ప్రోగ్రామ్‌ను డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, అఫ్తాల్మిక్ ఆఫీసర్ రఘురామిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ స్కూల్లో చదువుతున్న ప్రతి ఒక్కరు సంవత్సరమునకు ఒక సారి కంటి పరీక్షలు చేసుకొని దృష్టిలోపము ఉంటే సరి అయిన కళ్ల అద్దాలు వాడినట్లయితే కంటి చూపు కోల్పోకుండ ఉండడమే కాకుండా మంచి చదువులు కూడ చదువవచ్చన్నారు. అఫ్తాల్మిక్ ఆఫీసర్ కేజే రఘురామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు నుండి అక్టోబర్ వరకు అంటే 3 నెలలు కడప అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలు అందరికి రోజుకు 200మందికి కంటి పరీక్షలు ప్రతి రోజు చేసి వారికి ప్రభుత్వం తరపున మంచి కళ్లజోళ్లు ఇవ్వడం జరుగుతుందని, పిల్లలకు వంశ పారంపర్యంగా వచ్చే దృష్టి లోపాలతో పాటు, ఎక్కువగా సెల్ ఫోన్ వాడకం వలన, పిల్లలు ఇంటి దగ్గర చీకటిలో చదువుకోవడం వలన, సరి అయిన పోషక ఆహారం తీసుకోక పోవడముతో ప్రతి సంవత్సరం దృష్టి లోపం ఉన్న వారు వారికి తెలియక కొంతమంది, తెలిసిన సిగ్గుతో అద్దాలు వాడక కంటిలోపం పెరిగి తరువాత అద్దాలు ఇచ్చిన సరిగా చూపు రాకచాలా ఇబ్బంది పడుతారని, దృష్టి లోపాలతో పాటు, మెల్ల కన్ను, పుట్టుకతో కొంతమందికి శుక్లం రావడం వలన మరి కొంతమందికి ఏది అయిన ప్రమాదం జరిగినప్పుడు, దీపావళి రోజున జాగ్రత్తలు తీసుకోకుండా పటాకులు కాల్చిన సందర్భంలో కూడ చూపు కోల్పోతున్నారని, కావున పిల్లల అందరికి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దృష్టి లోపము ఉన్నవారిని జిల్లా అంధత్వ నివారణ సంఘం ద్వారా ఉచిత అద్దాలతో పాటు అవసరం అయిన వారికి మందులు, ఉచిత శస్త్ర చికిత్సలు కూడ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, స్కూల్ ఉపాధ్యాయులు, ఆశలు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీ వద్దు-ప్రజారోగ్యం ముద్దు

ముద్దనూరు, ఆగస్టు 01, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని పెద్ద దుద్యాల గ్రామంలో ఏర్పాటుచేసిన జీఎం ఎకో ఫ్యాక్టరీని తక్షణం మూసివేయాలని గ్రామ ప్రజలు 9రోజుల నుండి చేస్తున్న ధర్నాకు గురువారం నాడు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి తన మద్దతు తెలిపారు. ఫ్యాక్టరీ అంతా తిరిగి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కర్మాగారం నుంచి వెలువడే కెమికల్ వలన జీవన జాతులకు హాని కలగడంతో పాటు గాలి, నీరు, నేలను కలుషితం చేసి ప్రజల ఆరోగ్యాన్ని, జీవితాన్ని నాశనం చేసే ఫ్యాక్టరీని మూసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, రైతులు, ఎన్డీఏ కూటమి నాయకులు కుడుముల శశిధర్ రెడ్డి, రంగారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిఖా వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, ఆగస్టు 1, ప్రభాతవార్త :



రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండల పరిధిలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో జరిగే గురువారం కెహెచ్‌కె బేకరి ఓనర్ కుమారుడు మొహిబుల్లా ఖాన్ వివాహ వేడుకలకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మరియు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు, మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డిలు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈయన వెంట పలువురు పాల్గొన్నారు.

## ఖదీర్ భౌతిక కాయానికి మంత్రి నివాళి

రాయచోటి, ఆగస్టు 1, ప్రభాతవార్త:



రాయచోటిలోని మున్సిపాలిటీ పరిధిలోని సుండుపల్లె రోడ్డులో ఉండే ఖదీర్ బ్యాటరీ షాపు ఓనరు ఖదీర్ మరణించడంతో విషయం తెలుసున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గురువారం వారి ఇంటికి వెళ్లి ఖదీర్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. మంత్రి వెంట నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇక కడప నగరంలో పచ్చదనం

కడప కార్పొరేషన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కడప నగరంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.అనిల్‌కుమార్ తెలిపారు. గురువారం కడప నగరపాలక సంస్థలోని తన ఛాంబర్‌లో అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ 2023-24 ఏడాదిలో ఐదువేల మొక్కలు రోడ్డుకు ఇరుపక్కల నాటినట్లు గుర్తు చేశారు. అలాగే డివైడర్‌కు మధ్యలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. నగర శివార్లలోని లలితాదేవి ఆలయం పక్కన ఉన్న ప్రకృతి వనంలో వెయ్యి మొక్కలు నాటామని పేర్కొన్నారు. అందులో పండ్ల, పూల మొక్కలు ఉన్నాయన్నారు. 7 ఎకరాల్లో ఉన్న ప్రకతి వనంలో చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నర్సరీ కూడా 200 స్క్వేర్ ఫీట్‌లో ఏర్పాటు చేశామన్నారు. అక్కడ బోరు బావి ఉన్నట్లు చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్లీన్ కడప వనం కార్యక్రమంలో భాగంగా 1.70 ఎకరాల భూమిలో అమ్మకు ఒక చెట్టు పేరుతో మొక్కలను నాటిట్లు వెల్లడించారు. అక్కడ కూడా ఫినిషింగ్ ఏర్పాటు చేశామన్నారు. త్వరలో డ్రిప్ సౌకర్యం కల్పిస్తామన్నారు.

## ముమ్మరంగా పెన్షన్ పంపినీ

పీలేరు, ఆగస్టు01 ప్రభాతవార్తః

నియోజకవర్గ పరిధిలో కలికిరి పంచాయతీలో గిరిజన కాలనీలో ఉదయం 6గంటలకే మదనపల్లె సబ్ కలెక్టర్ మెగా స్వరూప్, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాస వర్మతో కలిసి గురువారం పెన్షన్ పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక మదనపల్లె డివిజన్ లో జరిగిన వివిధ రకాల సంఘటనల నేపథ్యంలో మదనపల్లె సబ్ కలెక్టర్‌గా ఐఏఎస్ అధికారిణి మెగా స్వరూప్ నియమించడం అక్రమాలకు అవినీతికి అడ్డుకట్ట వేసినట్లు అయ్యింది. ఈనేపథ్యంలో 1వ తేదీ ఉదయాన్నే మదనపల్లె సబ్ కలెక్టర్ కలికిరి కి చేరుకుని మొదటి విడతగా పెన్షన్‌లు పంపిణీ చేసి గురుకుల పాఠశాలను తనిఖీ చేయడమే కాకుండా పిల్లలతో కలిసి భోజనం రుచి చూశారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు మేస్త్రీ సిద్దయ్య ఆచారి, బండకాడపల్లె రాజ, పంచాయతీ అధికారులు, క్రాసురోడ్డు మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రయాలపై దాడులు

కడప క్రైం, ఆగస్టు 1, ప్రభాతవార్త:

కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పర్యవేక్షణలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్ ఆధ్వర్యంలో గంజాయి విక్రయాలపై విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నామని రిమ్స్ ఇన్‌స్పెక్టర్ కె.రామచంద్ర తెలిపారు. ఈ నేపథ్యంలో రిమ్స్ పీఎస్ పరిధిలో రూ.10వేలు విలువ చేసే 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇన్‌ఛార్జి డీఎస్పీ సుధాకర్ సూచనలతో గురువారం తమ సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా చలమారెడ్డిపల్లి సర్కిల్ వద్ద గంజాయి విక్రయిస్తున్న ఎస్.బాలకొండారెడ్డి అలియాస్ కొండారెడ్డి గంజాయి కలిగి ఉండడంతో అతన్ని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






